# కొలొస్సీ 2:16 లోని
# నెలారంభ దినము సంగతి ఏమిటి?

==================================

యషువ మెసీయ నందు ప్రియ సహోదరుడా సహోదరీ! షలోం. నెలారంభ దినము ఆరాధన బైబిల్లో ఉందా? అని చాలామంది అడుగుతున్నారు. అవును ఉంది:

లేఖనాలు పరిశీలించి తెలుసుకుందామా!

## క్రొత్త నిబంధనలోని వాక్యము:

-------------------------------------------

కొలస్సీ 2:16. కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ **నెలారంభ దినము**, విశ్రాంతిదినములు అనువాటి విషయములోనైనను, మీకు తీర్పు తీర్చనెవనికిని అవకాశమియ్యకుడి.

Colossians 2:16. Let no man therefore judge you in meat or drink, or in respect to a holy day or the beginning of the months or the Sabbath days,

## పాత నిబంధనలోని వాక్యములు:

--------------------------------------------

సంఖ్యా 10:10. మరియు ఉత్సవ దినమందును నియామక కాలములయందును నెలల ఆరంభములయందును (the beginnings of your months/ నెలల ఆరంభములయందును), మీరు దహనబలులనుగాని సమాధానబలులనుగాని అర్పించునప్పుడు ఆ బూరలు ఊదవలెను అప్పుడు అవి మీ యెలోహీం సన్నిధిని మీకు జ్ఞాపకార్థముగా ఉండును మీ యెలోహీం అయిన యావెను నేనే.

Numbers 10:10. Also in the day of your gladness and in your solemn days, and in the beginnings of your months, ye shall blow with the trumpets

over your burnt offerings and over the sacrifices of your peace offerings, that they may be to you for a memorial before your Elohim: I am Yahweh your Elohim."

సంఖ్యా 28:11. నెల నెలకు మొదటిదినమున (the beginnings of your months/నెలనెలకు మొదటిదినమున) యావెకు దహనబలి అర్పించవలెను. రెండు కోడెదూడలను ఒక పొట్టేలును నిర్దోషమైన యేడాదివగు ఏడు గొఱ్ఱపిల్లలను వాటిలో ప్రతి కోడెదూడతోను, 12. నూనెతో కలుపబడిన తూమెడు పిండిలో మూడు పదియవవంతులను నైవేద్యముగాను ఒక్కొక్క పొట్టేలుతోను, నూనెతో కలపబడి తూమెడు పిండిలో రెండు పదియవ వంతులను నైవేద్యముగాను, ఒక్కొక్క గొఱ్ఱపిల్లతో నూనెతో కలపబడిన తూమెడు పిండిలో నొక పదియవవంతును నైవేద్యముగాను చేయవలెను. 13. అది యావెకు ఇంపైన సువాసనగల దహనబలి. 14. వాటి పానార్పణములు ఒక్కొక్క కోడెతో పడిన్నర ద్రాక్షారసమును పొట్టేలుతో పడియు గొఱ్ఱపిల్లతో ముప్పావును ఉండవలెను. ఇది సంవత్సరములో మాస మాసమునకు జరుగవలసిన దహనబలి.

Numbers 28:11. "`And in the beginnings of your months ye shall offer a burnt offering unto Yahweh: two young bullocks and one ram, seven lambs of the first year without spot;

2. రాజులు 4:22,23 ఒక పనివానిని ఒక గాడిదను నాయొద్దకు పంపుము; నేను యావెజనుని యొద్దకు పోయివచ్చెదనని తన పెనిమిటితో ఆమె యనగా 23. అతడు నేడు నెలారంభదినము కాదే (the beginnig of the month); విశ్రాంతిదినము కాదే; అతనియొద్దకు ఎందుకు పోవుదువని యడుగగా ఆమె నేను పోవుట మంచిదని చెప్పి...

2. Kings 4:22. And she called unto her husband and said, "Send me, I pray thee, one of the young men and one of the asses, that I may run to the man of Yahweh and come back." 23. And he said, "Why wilt thou go to him today? It is neither the beginnig of the month ; nor Sabbath." And she said, "It shall be well."

కీర్తనలు 81:3. నెలారంభదినము నాడు (the beginnig of the month) కొమ్ము ఊదుడి మనము పండుగ ఆచరించు దినమగు నియామకకాలమునాడు  కొమ్ము ఊదుడి.

Psalms 81:3. Blow the trumpet in  the beginnig of the month, at the time appointed, on our solemn feast day.

1.సమూయేలు 20:5. అందుకు దావీదు రేపటి దినము నెలారంభదినము (the beginnig of the month): అప్పుడు నేను తప్పక రాజుతో కూడ కూర్చుండి భోజనము చేయవలెను; అయితే ఎల్లుండి సాయంత్రమువరకు చేనిలో దాగుటకు నాకు సెలవిమ్ము.

1.Samuel 20:5. And David said unto Jonathan, "Behold, tomorrow is the beginning of the month, and I should not fail to sit with the king at meat; but let me go, that I may hide myself in the field unto the third day at evening.

1.సమూయేలు 20:18. మరియు యోనాతాను దావీదుతో ఇట్లనెను రేపటి దినము నెలారంభదినము (the beginnig of the month); నీ స్థలము ఖాళిగా కనబడును గదా;

1.Samuuel 20:18. Then Jonathan said to David, "Tomorrow is the beginnig of the month, and thou shalt be missed because thy seat will be empty.

యెహెజ్కేల్ 46:1. సర్వాధికారి అయిన యావె  సెలవిచ్చునదేమనగా తూర్పు తట్టు చూచు లోపటి ఆవరణపు గుమ్మము, పనిచేయు ఆరు దినములు మూయబడియుండి, విశ్రాంతిదినమునను, నెలారంభదినము (beginning of the month) దినమునను తీయబడియుండవలెను.

Ezekiel 46:1. "`Thus saith the Sovereign Yahweh: The gate of the inner court that looketh toward the east shall be shut the six working days, but on the Sabbath it shall be opened, and on the day of beginning of the month it shall be opened.

యెహెజ్కేల్ 46:3. మరియు విశ్రాంతిదినములలోను నెలారంభ దినములలోను (the beginnig of the months)  దేశజనులు ఆ తలుపుదగ్గర నిలువబడి యావెకు ఆరాధన చేయవలెను.

Ezekiel 46:3. Likewise the people of the land shall worship at the door of this gate before Yahweh on the Sabbaths and on the beginnig of the months.

యెహెజ్కేల్ 46:6. నెలారంభ దినము నాడు (the beginnig of the month) ) నిర్దోషమైన చిన్న కోడెను నిర్దోషమైన ఆరు గొఱ్ఱపిల్లలను నిర్దోషమైన యొక పొట్టేలును అర్పింపవలెను.

Ezekiel 46:6. And on the day of the beginnig of the month it shall be a young bullock without blemish and six lambs and a ram; they shall be without blemish.

2. దిన 2:4. నా ఎలోహీం అయిన యావె సన్నిధిని సుగంధవర్గములను ధూపము వేయుటకును సన్నిధి రొట్టెలను నిత్యము ఉంచుటకును, ఉదయ సాయంకాలములయందును, విశ్రాంతిదినములయందును, నెలారంభ దినముల యందును (the beginnig of the months) , మా ఎలోహీం అయిన యావెకు ఏర్పాటైన ఉత్సవములయందును, ఇశ్రాయేలీయులు నిత్యమును అర్పింపవలసిన దహనబలులను అర్పించుటకును, ఆయన నామ ఘనతకొరకు మందిరమొకటి ఆయనకు ప్రతిష్ఠితము చేయబడునట్లుగా నేను కట్టించబోవుచున్నాను.

2.Chronicles 2:4. Behold, I build a house to the name of Yahweh my Elohim, to dedicate it to Him and to burn before Him sweet incense, and for he continual show bread, and for the burnt offerings morning and evening, on the Sabbaths and on the beginnig of the months and on the solemn feasts of Yahweh our Elohim. This is an ordinance for ever to Israel.

2.దిన 8:13. మోషే యిచ్చిన ఆజ్ఞనుబట్టి విశ్రాంతిదినములయందును, నెలారంభ దినముల యందును (the beginnig of the months), నియామక కాలములయందును, సంవత్సరమునకు ముమ్మారు జరుగు పండుగలయందును, అనగా పులియని రొట్టెల పండుగయందును వారముల పండుగయందును పర్ణశాలల పండుగయందును యావెకు దహనబలులు అర్పించుచువచ్చెను.

2. Chronicles 8:13. according to a certain rate every day, offering according to the commandment of Moses on the Sabbaths and on the beginnig of the months and on the solemn feasts, three times in the year: on the Feast of Unleavened Bread and on the Feast of Weeks and on the Feast of Tabernacles.

2.దిన 31:3. మరియు యావె ధర్మశాస్త్రమునందు వ్రాయబడియున్న విధినిబట్టి జరుగు ఉదయాస్తమయముల దహనబలులను విశ్రాంతిదినములకును నెలారంభ దినముల యందును (the beginnig of the months) నియామకకాలములకును ఏర్పడియున్న దహనబలులను అర్పించుటకై తనకు కలిగిన ఆస్తిలోనుండి రాజు ఒక భాగమును ఏర్పాటుచేసెను.

2. Chronicles 31:3. He appointed also the king's portion of his substance for the burnt offerings, to wit: for the morning and evening burnt offerings, and the burnt offerings for the Sabbaths and for the beginning of the months and for the set feasts, as it is written in the law of Yahweh.

1. దిన 23:30. అనుదినము ఉదయ సాయంకాలములయందు యావెను గూర్చిన స్తుతి పాటలు పాడుటకును, విశ్రాంతిదినములలోను, నెలారంభ దినముల యందును (the beginnig of the months)) పండుగలలోను యావెకు దహనబలులను అర్పింపవలసిన సమయములన్నిటిలోను, లెక్కకు సరియైనవారు వంతు ప్రకారము నిత్యము యావె సన్నిధిని సేవ జరిగించుటకును నియమింపబడిరి.

1.Chronicles 23:30. and to stand every morning to thank and praise Yahweh, and likewise at evening; 31. and to offer all burnt sacrifices unto Yahweh on the Sabbaths, on the beginning of the months, and on the set feasts, by number according to the order commanded unto them, continually before Yahweh;

ఎజ్రా 3:5.తరువాత నిత్యమైన దహనబలిని, నెలారంభ దినముల యందును (the beginnig of the months) యావెయొక్క నియామకమైన పండుగలకును ప్రతిష్ఠితమైన దహనబలులను, ఒక్కొక్కడు తెచ్చిన స్వేచ్చార్పణలను అర్పించుచువచ్చిరి.

Ezra 3:5. and afterward offered the continual burnt offering, both of the beginning of the months and of all the set feasts of Yahweh that were consecrated, and of every one who willingly offered a freewill offering unto Yahweh.

యెషయా 66:23. ప్రతి నెలారంభ దినముల యందును (the beginnig of the months ప్రతి విశ్రాంతిదినమునను నా సన్నిధిని మ్రొక్కుటకై సమస్త శరీరులు వచ్చెదరు అని యావె సెలవిచ్చుచున్నాడు.

Isaiah 66:23. And it shall come to pass that from one beginning of the months to another, and from one Sabbath to another, shall all flesh come to worship before Me," saith Yahweh.

**యెషయా 1:13,14,**

**ఆమోసు 8:5,**

**హోషేయా 2:11. లలో కూడా చెప్పబడినవి.**

మోషే కాలములో పరమతండ్రి అయిన యావె నెలల ఆరంభమందు సమాజముగా కూడమని చెప్పాడు. సంఖ్యా 10:10, 28:11,

తరువాత నుండి లేఖనములలో ఇది " అమావాస్య " అని వ్రాయబడినది. వాస్తవంగా చూస్తే అమావాస్య  నుండే నెల ఆరంభము అవ్వడంలేదు. ఇది మీరు పరిశీలించి చూడండి. సంవత్సరానికి 12 నెలలు ఉన్నాయి. ప్రతి హెబ్రీ నెలకి రోజులు అన్నీ సమానంగా లేవు. 30,29,30,29 చొప్పున ఉన్నవి. క్యాలెండరులో చూస్తే నెలపొడుపురోజుననే నెల మొదలవ్వడంలేదు.  క్యాలెండరు ప్రకారంగా చూస్తే ఒకరకంగాను అలాకాదు అమావాస్య  చూసే అంటే వేరొకరకంగాను ఉంటుంది పరిస్తితి. అందుకే ఇక్కడ కొంతమంది నెలవంకను చూసి చేస్తున్నారు మరికొంతమంది క్యాలెండరును బట్టి నెల ఆరంభము చూసి చేస్తున్నారు: దీన్ని పెద్ద రాద్ధాంతము చెయ్యాల్సింది ఏమీ లేదు గాని. నెలల ఆరంభమున అనునది మీరు నిర్ణయించుకోవలసిన విషయం. కాని మాస మాసమునకు యావెకు సమాజముగా కూడుట అనునది ముఖ్యము. గనుక నెలల ఆరంభమందు సమాజముగా కూడుట పరమతండ్రి అయిన యావె నిర్ణయించిన చట్టము.

కీర్తనలు 81:3. నెలల ఆరంభమందు (the beginning of the month) కొమ్ము ఊదుడి మనము పండుగ ఆచరించు దినమగు పున్నమనాడు కొమ్ము ఊదుడి.

Psalms  81:3. Blow the trumpet in the beginning of the month, at the time appointed, on our solemn feast day.

దానిని అనుసరించే ఈరోజు మనమంతా ఇశ్రాయేలీయులతో పాటు నెల ఆరంభ దినము (the beginning of the month) ఆరాధనలు చేస్తున్నాము: దానినే కొలస్సీ పత్రికలో అపోస్తలుడైన సౌలు వ్రాస్తున్నాడు.

కొలస్సీ 2:16. కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ నెలల ఆరంభమందు (the beginning of the month) విశ్రాంతిదినములు అనువాటి విషయములోనైనను, మీకు తీర్పు తీర్చనెవనికిని అవకాశమియ్యకుడి. **అంటే వాటిని పాటించమని సౌలు చెప్పుతున్నాడు.**

Colossians 2:16. Let no man therefore judge you in meat or drink, or in respect to a holy day or the beginning of the month or the Sabbath days,

సాతాను బోధకులు ఈ వాక్యాన్ని వక్రీకరించి చెప్పుతారు. అయితే అది ఏమిటో వాక్యమెరిగిన మనకు తెలుసు గనుక ఆ ప్రకారముగా మనము నెల ఆరంభ దినము (the beginning of the month) ఆరాధనలు చేసి పరమతండ్రి అయిన యావె యొక్క దీవెనలు పొందుకుందాము:

| **అంటే దీని అర్థం ఏమిటి?**<br>================== | **అంటే దీని అర్థం ఏమిటి?**<br>================== |
|---|---|
| కొలస్సీ 2:16. కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ నెలల ఆరంభమందు (the beginning of the month) విశ్రాంతిదినములు అనువాటి విషయములోనైనను, మీకు తీర్పు తీర్చనెవనికిని అవకాశమియ్యకుడి. | 1 తిమోతి 5:14. కాబట్టి యౌవన స్త్రీలు వివాహము చేసికొని పిల్లలను కని గృహపరిపాలన జరిగించుచు, నిందించుటకు విరోధికి అవకాశమియ్యకుండవలెనని కోరుచున్నాను. |

**సదా ఆయన సేవలో**

**మీ బ్రదర్: ఐజక్ ఇ. కుసుమ**

**సెల్: 0091 98493 85038**